చెరువులో దూకి ఒకరి ఆత్మహత్య

కోటగిరి, ఆగస్టు 29: మండల కేంద్రానికి చెందిన తన్ను(43) గ్రామ శివారులోని దామర చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. తన్ను కొంత కాలంగా మద్యానికి బానిసై అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో తీవ్ర మనస్తాపం చెంది గురువారం ఉదయం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తెలిపారు. మృతుడి కుమారుడు అర్బాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

ఘన్‌సూర్‌లో ఒకరి హత్య!

డిచ్‌పల్లి, ఆగస్టు 29: డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నడ్పల్లి తండాకు చెందిన బట్టు కృష్ణ (25) హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు. కృష్ణ బుధవారం సాయంత్రం అంగడిలో సరుకులు తీసుకుంటానని ఇంట్లో చెప్పి బయటికి వెళ్లి, ఓ చికెన్ సెంటర్ వద్ద విగతాజీవిగా పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు చికెన్ సెంటర్ వద్దకు వెళ్లి పరిశీలించారు. మృతుడి వీపులో పదునైన ఆయుధంతో పొడిచినట్లు మూడు గాయాలు ఉన్నాయని తెలిపారు. ఏదైనా వివాదం జరిగి గుర్తు తెలియని వ్యక్తులు తీవ్రంగా గాయపర్చగా తీవ్ర రక్తస్రావంతో మృతిచెంది ఉంటాడని పేర్కొన్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహ్మద్ షరీఫ్ తెలిపారు.

పంట పాలంలో గుర్తు తెలియని మృతదేహం

వినాయక్‌నగర్, ఆగస్టు 29: నిజామాబాద్ రూరల్ మండల పరిధిలోని ఆకుల కొండూరు గ్రామ శివారులోని ఓ పంట పాలంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న రూరల్ పోలీసులకు అక్కడికి చేరుకొని పరిశీలించారు. రెండు మూడు రోజుల క్రితం మరణించి ఉంటాడని, మృతుడి వయస్సు 35 నుంచి 40 ఏండ్ల వరకు ఉంటుందని భావిస్తున్నారు. ఎవరైనా హత్య చేశారా లేక అనారోగ్యసమస్యతో మృతి చెందాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మృతుడికి సంబంధించి ఎలాంటి ఆధారాలూ లభించలేదని, కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై ఆసిఫ్ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ఖలీల్‌వాడి, ఆగస్టు 29: జిల్లా కేంద్రంలో నలంద డిగ్రీ కళాశాలలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకుడు ఘనపూర్ వెంకటేశ్వర్లు ,ప్రిన్సిపాల్ స్వప్న, అర్సపల్లి పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది స్వరూప, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

పొతంగల్, ఆగస్టు 29: మండలంలోని పీహెచ్‌సీలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ నారాయణ మాట్లాడుతూ..వృద్ధాప్యంలోవచ్చే సాధారణ ఆరోగ్య సమస్యలు, రక్తపోటు, మధుమేహం, మోకాళ్ల నొప్పులు, ఇతర జబ్బులకు ప్రత్యేకంగా చికిత్స చేసి, మందులు అందజేశామన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు రాధిక, కరణ్, వెంకటేశ్, శ్రావ్య, హెల్త్ సూపర్‌వైజర్లు సుజాత, సావిత్రి, ఫార్మాసిస్ట్ పురుషోత్తం, నిరత, జబిన తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

- హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌కు నివాళులు
- పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 29: జిల్లాలో గురువారం హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ధ్యాన్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా యువజన క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక డీఎస్ఏ మినీ స్టేడియంలో ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. తెలంగాణ యూనివర్సిటీలో స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ బాలకిషన్ ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరి, ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్.ఆరతి హాజరై మాట్లాడారు. ఇంటర్ స్టేట్ యూనివర్సిటీలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజిస్ట్రార్ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. కోటగిరి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, ధర్పల్లి లోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రూరల్ మండలంలోని గుండారం జడ్పీహెచ్ఎస్‌లో గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, ఉపాధ్యాయులకు పద్యాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మోస్రా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. పోతంగల్ మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. రుద్రూర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో మూడు రోజులు కార్యక్రమాలను నిర్వహించారు. మొదటి రోజు కళాశాల విద్యార్థులకు క్రీడా పోటీలు, రెండో రోజు అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. మూడో రోజు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. నవీపేటలోని మోడల్ స్కూల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. మాక్లూర్ మండలం దాస్‌నగర్‌లోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ ధాత్రిక వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఫిజికల్ డైరెక్టర్ రాజ్‌కుమార్‌ను కళాశాల డైరెక్టర్లు లక్ష్మణ్ భానుచందర్ ప్రిన్సిపాల్ విజయకర్తన్ సన్మానించారు. రెంజల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రెండు రోజులుగా క్రీడా పోటీలు నిర్వహించామని హెచ్ఎం ఆంజనేయులు తెలిపారు. గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు, మిఠాయిలను అందజేశారు. వేల్పూర్ మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీమ్‌గల్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించినట్లు కరస్పాండెంట్ డాక్టర్ షఫీ తెలిపారు.

పొతంగల్ జడ్పీ హైస్కూల్‌లో ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీచర్లు

రుద్రూర్‌లో ఫుడ్ సైన్స్ కళాశాల విద్యార్థుల ర్యాలీ

నవీపేట మోడల్ స్కూల్‌లో క్రీడా పోటీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

బాలుడిపై వీధికుక్క దాడి

వినాయక్‌నగర్, ఆగస్టు 29: నగరశివారులోని సారంగాపూర్ పరిధిలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఓ బాలుడిపై వీధి కుక్క దాడి చేయడంతో, తీవ్రగాయాలైన బాలుడుని దవాఖానకు తరలించారు. సారంగాపూర్‌లోని డెయిరీ ఫారానికి చెందిన షేక్ సుమేర్ అనే బాలుడు గురువారం తన ఇంటి వద్ద ఆడుకుంటుండగా ఓ కుక్కు దాడి చేసింది. దీంతో బాలుడి తల, చెవి భాగంగా గాయాలు కాగా.. వెంటనే తల్లిదండ్రులు జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వీధి కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం, జైలు నుంచి విడుదలైన నేపథ్యంలో జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదులు సంబురాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రాజేందర్‌రెడ్డి, గిరిధర్ రావు, ఎన్ఎల్ శాస్త్రి, కిరణ్‌కుమార్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, వినాయక్, రత్నాకర్‌రెడ్డి, బాగిర్తి సాయిరెడ్డి పాల్గొన్నారు.

–ఖలీల్‌వాడి, ఆగస్టు 29

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఇందల్వాయి, ఆగస్టు 29 : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి గురువారం అందజేశారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని గూపన్‌పల్లి బైపాస్ రోడ్డు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, నాయకులు దశరథ్, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

రైతులందరి రుణాలు మాఫీ చేయాలి

సీపీఎం నాయకుల డిమాండ్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

ఖలీల్‌వాడి/ కంఠేశ్వర్/ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 29: రాష్ట్రంలోని రైతులందరి రుణాలను మాఫీ చేయాలని సీపీఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగ పార్టీ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 వరకు రాష్ట్రంలోని రైతులందరి రూ. రెండు లక్షలలోపు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిందని తెలిపారు. రూ. 31 వేల కోట్లకు రూ. 17 వేల కోట్లు మాత్రమే నిధులు విడుదల చేయడంతో ఇంకా అనేక మంది రైతులు రుణమాఫీ కాక, అధికారులు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రైతులందరికీ రుణమాఫీ చేయడంతోపాటు రైతు భరోసా అమలుచేసి, వరి పంటకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుజాత, నగర నాయకులు కటారి రాములు, నల్వాల నర్సయ్య, కృష్ణ, సతీశ్, గంగాధర్ పాల్గొన్నారు.

ఆర్డీవో ఆఫీస్‌లో వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

రుణమాఫీ చేయాలంటూ ఆర్మూర్ పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ గజానన్‌కు సీపీఎం నాయకులు వినతిప్రతం అందజేశారు. ఆపార్టీ నాయకుడు వెంకటేశ్ మాట్లాడుతూ 50 శాతం మందికి కూడా రుణమాఫీ చేయలేదని, రుణమాఫీ కానీ రైతులు అయోమయంలో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా రుణమాఫీ చేయాలని కోరారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ఖలీల్‌వాడి/ సుభాష్‌నగర్/ ధర్పల్లి/ ఏర్గట్ల/ ఆర్మూర్‌టౌన్/ బాల్కొండ, ఆగస్టు 29: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో గురువారం తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. ప్రధానాచార్యులు డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ..తెలుగు భాషను అన్ని రంగాల్లో విరివిగా నిత్యం వాడుతూ ఉంటేనే మన భాషను మనం కాపాడుకోగలమని అన్నారు. తద్వారా మన సంస్కృతిని ముందు తరాలకు అందించగలమన్నారు. వైస్‌ప్రిన్సిపాల్ రంగరత్నం, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. నగరంలో శబ్ద తరంగిణి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు షేర్ల దయానంద్, గుర్రం ప్రకాశ్‌గౌడ్, దయానంద్, సాయిప్రసాద్, సందీప్‌రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎన్.జ్యోతి, తెలుగు విభాగాధిపతి బోయినపల్లి ప్రభాకర్, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీరాం, అధ్యాపకులు పాల్గొన్నారు. ఏర్గట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస, పద్యాలు, తెలుగులో మాట్లాడుకుందాంపై పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి ప్రశంసా పత్రాలు, పుస్తకాలను అందజేశారు. తడ్‌పాకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడల, తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం శ్రీకృష్ణ చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆర్మూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో క్రీడా దినోత్సవం, తెలుగు బాషా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ చంద్రిక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించామన్నారు. ప్రిన్సిపాల్ రజియొద్దీన్ అస్లాం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి గీతాభవన్ ప్రాంగణంలో తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు. గీతాభవనం కోశాధికారి అరెట్టి లక్ష్మీనారాయణ, ఉపకార్యదర్శి చంద్రశేఖర్, ఆర్థిక సలహాదారులు షేర్ల దయానంద్, లక్కంరెడ్డి, గుర్రం ప్రకాశ్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జీజీ కళాశాలలో గిడుడు రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

ఆర్మూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో

నాగేపూర్‌లో రక్త పరీక్షలు

నవీపేట, ఆగస్టు 29: నాగేపూర్ గ్రామంలో గురువారం వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో లింక్ వర్కర్ ఒడ్డె రవి రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుభాస్, పంచాయతీ కార్యదర్శి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే

మోర్తాడ్, ఆగస్టు29: చౌట్‌పల్లి పీహెచ్‌సీ పరిధిలోని మోర్తాడ్, హాసాకొత్తూర్ గ్రామాల్లో గురువారం ఆరోగ్యసర్వే నిర్వహించారు. ఆరోగ్యవిస్తరణ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

PASSPORT LOST

★దుబ్బాక నరేష్ S/o దుబ్బాక నడిపి గంగాధర్ H.No:2-53, గగ్గుపల్లి, ఆర్మూర్ మండలం, నిజామాబాద్. నేను ఆర్మూర్ నుండి గగ్గుపల్లికి బైక్‌పై వెళ్తుండగా K4734291 నం|| గల పాస్‌పోర్టు పోయినది దొరికిన వారు సం|| 97052 27025.

NTZ-340275

CHANGE OF NAME

★I, METHARI SUPRIYA, R/o. H.No. 6-61/4, Velpoor, (D) Nzb. Changed my Surname/ Name as NANDIPETA VASAVI W/o.NANDIPETA SATHEESH

NTZ-340370

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వృద్ధుడి మృతి

ఎడపల్లి, ఆగస్టు 29: జానకంపేట్ గ్రామంలో రెంజల్‌కు చెందిన యాచకుడు పాండవుల లక్ష్మణ్ (70) గురువారం మృతి చెందినట్లు ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఎస్సై కథనం.. రెంజల్ మృతుడు కొన్నేండ్ల క్రితం నుంచి బోధన్‌లోని శక్కర్ నగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఉండున్నాడు. వారం క్రితం రెంజల్‌లో పెండ్లికి అని ఇంట్లో చెప్పి వెళ్లాడు. మృతునికి మతిస్థిమితం సరిగా లేదు, కల్లు సేవించే అలవాటు ఉంది. మృతుడి మేన కోడలు పిల్లి రాధ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ముప్కాల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులను గురువారం ఉపాధ్యాయులు సన్మానించారు. హెచ్ఎం గంగారాం, సిబ్బంది పాల్గొన్నారు. – ముప్కాల్, ఆగస్టు 29

కల వృత్తులను కాపాడాలి

ముప్కాల్, ఆగస్టు 29: మండల కేంద్రంలోని నాయీ బ్రాహ్మణ కులస్తులకు అన్యాయం జరుగుతోందని నాయీ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన గురువారం సంఘ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. స్థానిక మార్కెట్ యార్డు పక్కన జెంటిల్ మ్యాన్ హెయిర్ కటింగ్ షాపు మైనార్టీలు నడిపించడం తమ కులవృత్తులను అవమానించినట్లే అని అన్నారు. దానిని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి ప్రారంభించడం తమను అవమానించినట్లేనని అన్నారు. దీనికి నిరసనగా ఉమ్మడి బాల్కొండ నాయి బ్రాహ్మణ కులవృత్తుల దుకాణాలు బంద్ ఉంచామని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయిబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

షాపు నాదే..

ముప్కాల్‌లో బుధవారం ప్రారంభించిన జెంటింల్ మ్యాన్ హెయిర్ కటింగ్ షాపు తనదేనని కుదురుపాక రణవీర్ విలేకరులకు తెలిపారు. తన నాన్న కుదురుపాక నిరంజన్, తాత స్వాతంత్ర్య సమరయోధుడు కుదురు పాక గంగారాం అని తెలిపారు. తన వర్కింగ్ పార్ట్‌నర్‌గా తన మిత్రుడు ఈ షాప్‌ను నిర్వహిస్తున్నాడని, దీనిపై తప్పుడు ప్రచారం చేయవద్దని కోరారు.

రుణమాఫీ కోసం దరఖాస్తుల స్వీకరణ

మోర్తాడ్/ఏర్గట్ల/బోధన్ రూరల్, ఆగస్టు29: మోర్తాడ్ మండలం దొన్కల్, కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్, ఉప్లూర్‌లో గురువారం రుణమాఫీ రైతుల నుంచి వ్యవసాయాధికారులు దరఖాస్తులను తీసుకున్నారు. ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్‌లో రైతుల వివరాలను ఏఈవోలు సాయి సచిన్, మానస సేకరించారు. బోధన్ మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు పంట రుణమాఫీపై వివరాల సేకరించారు.

ఐదు సెల్‌ఫోన్లు రికవరీ

శక్కర్‌నగర్, ఆగస్టు 29: బోధన్ పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి చోరీకి గురైన పలువురి సెల్‌ఫోన్లను రికవరీ చేసి యజమానులకు అప్పగించినట్లు పట్టణ సీఐ సంద్ర వీరయ్య తెలిపారు. బాధితులు అందించిన ఫిర్యాదుల మేరకు ఐదు ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ సహకారంతో గుర్తించి బాధితులు చంద్రశేఖర్, గఫూర్ మాలిక్, గోపి, మహ్మద్ అజరుద్దీన్, నవీన్‌కు అప్పగించామని తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించిన ఒకరిపై కేసు

వేల్పూర్, ఆగస్టు 29: విధులకు ఆటంకం కలిగించిన ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగనాథ్ తెలిపారు. వెంకటాపూర్ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిను దూషించి విధులకు ఆటంకం కల్పించిన వేల్పూర్‌కు చెందిన జనార్ధన్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల అందజేత

మోర్తాడ్, ఆగస్టు29: జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని మోర్తాడ్ బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గోపి రూ.10వేలతో కొనుగోలు చేసిన క్రీడాదుస్తులను గురువారం అందజేశారు. నాయకులు పాల్గొన్నారు.

సొంతూరికి అంబులెన్స్ వితరణ

అంబులెన్స్‌ను అందజేస్తున్న దాతలు

భీమ్‌గల్, ఆగస్టు 29: ముచ్కూర్ గ్రామంలోని ప్రభుత్వ దవాఖానకు శనివారం అదే గ్రామానికి చెందిన నవీన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గురువారం అంబులెన్స్‌ను విరాళంగా అందించారు. అత్యవసర ఆరోగ్య సేవల నిమిత్తం దీనిని విరాళంగా అందిస్తున్నామని అన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు29: ఆర్మూర్ మండలం చేపూర్ శివారులోని క్షత్రియ కళాశాలలో మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలు నిర్వహించారు. ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి హాజరై క్రీడా పోటీలు ప్రారంభించారు. ఎంఈవో రాజగంగారాం పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

శక్కర్‌నగర్/రెంజల్, ఆగస్టు 29: బోధన్ పట్టణంలోని హనుమాన్ టేక్డీ, అంబేద్కర్ కాలనీల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఆయా వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు గురువారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఆయేషా వెల్ఫేర్ సొసైటీ చైర్మన్, బోధన్ మాజీ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా పుట్టిన రోజు సందర్భంగా వీటిని అందజేశామని తెలిపారు. పాఠశాలల్లో ముందుగా కౌన్సిలర్లు సంధ్యా రాణి, బెంజర్ గంగారాం పార్టీ నాయకులు, విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్ల రవీందర్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బెంజర్ గంగారాంలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రవిశంకర్ గౌడ్, ప్రవీణ్ జాదవ్, నాయకులు నరేశ్, సాగర్ పాల్గొన్నారు. రెంజల్ మండలం కళ్యాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేశారు. విద్యార్థులకు బ్యాగ్‌లను అందజేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూమారెడ్డి , ఉద్యమ నాయకులు డాక్టర్ తెలంగాణ శంకర్, కాశం సాయిలు, నల్లసాయిలు, ఉశకొయాల కుమార్, ముఖీం, అవేజ్‌ఖాన్ పాల్గొన్నారు.

వేధింపులకు గురైతే ఫోన్ చేయాలి

నందిపేట్, ఆగస్టు 29: మండల కేంద్రంలోని శ్రీసాయి జూనియర్, డిగ్రీ కళాశాలలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎస్సై హరిబాబు హాజరై మాట్లాడారు. విద్యార్థినులు, ఉద్యోగినులు, మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా, ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైనా షీటీం నంబర్ 8712659795కు గానీ, డయల్ 100కు గానీ సమాచారం అందించాలన్నారు.

పైప్‌లైన్ మరమ్మతు పనులు ప్రారంభం

మోర్తాడ్, ఆగస్టు29: తిమ్మాపూర్ గ్రామంలో చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ మరమ్మతు పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు గురువారం ప్రారంభించారు. నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **ఓటరు జాబితా సవరణ:** కోటగిరి, ఆగస్టు 29: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో ఓటరు జాబితా సవరణ చేపట్టినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో చందర్ అన్నారు. గురువారం ఎంపీడీవో ఆఫీస్‌లో బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు ఓటరు జాబితా సవరణ చేపట్టారు.
- **'ఉపాధి' బకాయిల చెల్లింపు:** కోటగిరి, ఆగస్టు 29: మండలంలో ఎనిమిది నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలు రూ.3.74 కోట్లు విడుదలకాగా..వాటిని అందజేస్తున్నట్లు ఏపీవో గంగాధర్ తెలిపారు. ఉమ్మడి కోటగిరి మండలంల